విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 4, జనవరి 2025

పోలీసుల తీరుపై మండిపడ్డ కదిరి శ్రీకాంత్ రెడ్డి..

విశాలాంధ్ర-తాడిపత్రి: పోలీసుల తీరుపై జనసేన పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ కదిరి శ్రీకాంత్‌రెడ్డి మండిపడ్డారు. పట్టణంలోని పుట్లూరు రోడ్ ఆర్డిటి కాలనీ వద్ద ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం కదిరి శ్రీకాంత్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ పోలీసులు గత వైసిపి ప్రభుత్వంలో వ్యవహరించినట్లు వ్యవహరిస్తూ ఫిర్యాదు దారులు ఇచ్చిన కేసులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, ఈ విషయాన్ని ఎస్పీ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. 6-9-2023లో యువరాజ్ అనే బాధితుడు సాక్షధారాలతో సహా సిసి పుటేజీలు పట్టణ పోలీస్‌స్టేషన్లో అందజేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. నెల రోజుల క్రిందట పెద్దవడుగూరు మండలం జనసేన పార్టీ నాయకుడు దూద్ వలి స్థలాన్ని కొంతమంది వ్యక్తులు దొంగ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని పెద్దవడుగూరు ఎస్సైకి, అలాగే సీఐ ఫిర్యాదు చేసినా ఇంతవరకు కేసు నమోదు చేయలేదన్నారు. తమ పార్టీ నాయకుడు దూద్‌వలి ఎస్సైను కేసు నమోదు చేయాలని అడగగా డీఎస్పీ చెప్పందే కేసు నమోదు చేయనని సమాధానం చెప్పారు. ఈ విషయాన్ని సిఐను అడగగా ఎస్ఐకి చెప్తానులే అని సమాధానం చెప్పారని, ఈ విషయం పై తానే స్వయంగా డీఎస్పీని అడగగా మరి మాట్లాడతానులే అని, మరలా ఫోన్ చేస్తున్నా లిఫ్ట్ కూడా చేయడం లేదన్నారు. పోలీసులు వైసీపీ ప్రభుత్వంలో వ్యవహరించట్లు వ్యవహరిస్తే సీఎం, డిప్యూటీ సీఎం, హెూమ్ మినిస్టర్ల దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలోనే గర్భిణీలకు సురక్షిత ప్రసవం

విశాలాంధ్ర-శెట్టూరు: గర్భిణులకు ప్రభుత్వ ఆసుపత్రి లోనే సురక్షిత ప్రసవం జరుగుతుంది అని డాక్టర్ తరుణ్ సాయి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం జరిగిన గర్భవతులకు క్లినిక్ దే సందర్భంగా గర్భవతులకు వివిధ రకాలైన పరీక్షలు చేశారు. ప్రతిరోజు సమతుల్యమైన ఆహారం తీసుకుంటేనే కడుపులో బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్ఓ శోభలత, పిహెచ్ఎన్, సరోజమ్మ, సూపర్వైజర్ లీలావతి, ల్యాబ్ టెక్నీషియన్ మంజునాథ్ పాల్గొన్నారు.

త్వరలో రాప్తాడులో అన్నాక్యాంటీన్

విశాలాంధ్ర-రాప్తాడు : పేదల ఆకలి తీర్చేందుకు రాప్తాడులో త్వరలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయనున్నా మని ఎంపీడీఓ బి.విజయలక్ష్మి తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు స్థలం ఎంపిక చేసేందుకు టీడీపీ మండల కన్వీనర్ పంపు కొండప్ప, సర్పంచ్ సాకే తిరుపాలుతో కలిసి రాప్తాడు వాటర్‌ప్లాంట్ పక్కన ఉన్న స్థలాన్ని శుక్రవారం పరిశీలించారు. ప్రభుత్వం నియోజక వర్గానికి ఒకటి చొప్పున అన్నా క్యాంటీన్ ఏర్పాటులో భాగంగా ఎమ్మెల్యే పరిటాల సునీత కృషితో రాప్తాడుకు మంజూరు అయిందన్నారు. రాప్తాడు వద్ద ఆటో నగర్ కార్మికులు, ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల కోసం గ్రామాల నుండి వచ్చే నిరుపేదలకు తక్కువ ధరతో ఆకలి తీర్చేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

కావలి ఈశ్వరప్పకు పులకుర్తి గ్రామస్తులు ఘన సన్మానం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : మండలంలోని పులకుర్తి గ్రామస్తుడు కావాలి ఈశ్వరప్ప జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి ఎన్‌హెచ్‌ఆర్‌పిఎఫ్ రాయలసీమ జోనల్ సెక్రెటరీగా ఎన్నికైన సందర్భంగా శుక్రవారం స్వగ్రామస్తులు ఆయన్ను ఘనంగా సన్మానించారు. పులకుర్తి గ్రామస్థుడు ఉద్యోగాల రీత్యా 30 ఏళ్ల క్రితం రాయదుర్గంలో సెటిల్ అవడంతో అంచలంచెలుగా ఎదుగుతూ జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి ఎన్‌హెచ్ ఆర్‌పిఎఫ్ రాయలసీమ జోనల్ సెక్రెటరీగా ఎన్నికయ్యారని సంతోషం వ్యక్తం చేశారు.

జగనన్న లేఅవుట్లపై విజిలెన్స్ తనిఖీలు ..

విశాలాంధ్ర-ఉరవకొండ : గత వైసిపి ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన జగనన్న లేఔట్లకు సంబంధించి ఉరవకొండ పట్టణంలో భూ సేకరణ సక్రమంగా జరిగిందా లేక అక్రమాలు జరిగాయా అనే కోణంపై విజిలెన్స్ అండ్ ఇన్ఫోర్స్మెంట్ అధికారులు శుక్రవారం ఉరవకొండలో తనిఖీలు నిర్వహించారు. స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో భూ సేకరణకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అలాగే భూ యాజమాన్యాలును కూడా పిలిచి విచారించారు. రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి ప్రభుత్వానికి ఎక్కువ ధరలకు భూములు అమ్ముకున్నారా లేక రైతుల భూములు సేకరించారా ప్రభుత్వం మంజూరు చేసిన పరిహారం ఎవరి ఖాతాలోకి జమ అయ్యింది తదితర అన్ని అంశాలపై కూడా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు విచారణ చేశారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారులు శ్రీనివాసులు, జమీల్ బాషా, వాసు ప్రకాష్ పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతి

విశాలాంధ్ర-గుత్తి: మున్సిపాలిటీ పరిధిలో ఆర్ఎస్ మెయిన్ బజార్ లో శుక్రవారం భారతదేశం మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుత్తి ఆర్ఎస్ కు చెందిన పట్టణ అభ్యుదయ వాదుల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి సత్కరించారు. వక్తలు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే దంపతులు చేసిన సేవలను, పేద బడుగు బలహీన వర్గాల విద్య అవసరం గుర్తించి వారికోసం అనేక పాఠశాలలను స్థాపించి విద్యావంతులుగా తీర్చిదిద్దారు. అదేవిధంగా మూఢ నమ్మకాల, సాంఘిక, సామాజిక దురాచారాలపై పోరాటపటిములతో ప్రజలను చైతన్యపరిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేఎం రంగనాయకులు, జీఎం బాషా, కౌన్సిలర్ వరదరాజులు, మహిళా కార్యకర్త సువర్ణ, బీఎస్పీ నాయకులు విజయ్, సిపిఐ నాయకులు మహబూబ్ బాషా, హెూటల్ వెంకీ, గుత్తి కోట గైడ్ రమేష్, ఏడవ వార్డు యువ నాయకులు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలి

విద్యుత్ చార్జీల పెంపు తగదు

సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని ఆర్అండ్‌బి బంగ్లాలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి.రంగయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో చెప్పిన సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలన్నారు. అంతేకాకుండా ఎన్నికల హామీలలో విద్యుత్ చార్జీలను పెంచబోనని వాగ్దానాలు చేశారు. మరలా ఇప్పుడు ట్రూ అప్ చార్జి, సర్దుబాటు చార్జీల పేరుతో విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపడం ఎంతవరకు సమంజస మని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అలాగే పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు పేదవారికి ఇంటి స్థలాలు ఇచ్చి ఇండ్లు నిర్మిస్తానని ఎన్నికలలో హామీ ఇచ్చారు. కానీ ఇప్పటికే పట్టించుకోలే దన్నారు. ఉపాధ్యాయ ఖాళీలను ముఖ్యమంత్రి వెంటనే బట్టి చేస్తానని మొదటి సంతకం చేసి ఆరు నెలలు కావస్తున్న భర్తీ చేయకపోగా, పోస్ట్ పోన్ చేసి కాలయాప చేయడం నిరుద్యోగులను దగా చేసినట్లేనన్నారు. కావున కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు పెద్దవడుగూరు సూర్యనారాయణ రెడ్డి సిపిఐ జిల్లా నాయకులు కేశవరెడ్డి, సంతోష్ సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ సిపిఐ మండల కార్యదర్శి నాగ రంగయ్య రజక వృత్తిదారుల సమైక్య సంఘం అధ్యక్షుడు శ్రీరాములు రైతు సంఘం నాయకులు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

వన్ హాస్పిటల్ వన్ విలేజ్‌లో ఫ్రీ హెల్త్ చెకప్ అందించాలి

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

విశాలాంధ్ర-అనంతపురం: వన్ హాస్పిటల్ వన్ విలేజ్‌లో ఫ్రీ హెల్త్ చెకప్ అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన (ఏబి-పిఎంజెఏవై) కింద ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మీటింగ్‌ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లాలో ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన కింద 6,76,813 మంది లబ్ధిదారులకు ఎన్రోల్ చేయాల్సి ఉండగా, ఈ ఏడాది మార్చి 15వ తేదీ వరకు 6,27,041 మంది లబ్ధిదారులను నమోదు చేశారని, 92.6 శాతం నమోదు పూర్తయిందని, పూర్తిస్థాయిలో లబ్ధిదారుల నమోదును ఏఎన్ఎంల ద్వారా త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. అసిస్టెంట్ కలెక్టర్‌తో సమన్వయం చేసుకొని మండలాలలో సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ లేదా టెలికాన్ఫరెన్స్ ద్వారా సమావేశాలను ఏర్పాటు చేసి పూర్తిచేయాలన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డుకు సంబంధించి ప్రత్యేకంగా ఎన్రోల్మెంట్ చేయడం ద్వారా దేశ వ్యాప్తంగా వైద్య సేవలు పొందేందుకు అవకాశం ఉంటుందని, ఏబి-పిఎంజెఏవై కింద లబ్ధిదారుల నమోదు, కార్డుల మంజూరుపై దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలోని అన్ని పీహెచ్సీలను ఎంపానల్మెంట్ పూర్తి చేయాలన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలు గ్రీవెన్స్ గురించి ప్రత్యేకంగా పబ్లిసిటీ చేయాలని, అలాగే ఎన్టీఆర్ వైద్య సేవలు గ్రీవెన్స్ కమిటీని ప్రతి నాలుగు నెలలకు ఒకసారి నిర్వహించే విధంగా చూడాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రుల్లో జరిగే ప్రసవాలను సంబంధించిన ఎన్టీఆర్ వైద్య సేవలో అప్లోడ్ చేయాలని, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులు దీనిని ఆన్లైన్ చేయాలని తద్వారా ఎన్టీఆర్ వైద్య సేవలు ద్వారా వచ్చే ఆదాయంతో ఆసుపత్రులను బాగుపడే విధంగా తయారు చేసుకోవాలని అన్నారు. సమావేశంలో జిల్లా డా.ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, డిసి హెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, డీపీఎం రవిశంకర్ పాల్గొన్నారు.

మినీ వెహికల్స్ డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జే.రాజారెడ్డి

విశాలాంధ్ర-అనంతపురం : ఏఐటీయూసీకి అనుబంధంగా అనంతపురం మినీ వెహికల్స్ డ్రైవర్స్ యూనియన్ నూతనంగా కళ్యాణ్‌దుర్గం బైపాస్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన స్టాండ్ బోర్డును ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ డిగ్రీలు, పీజీలు చేసిన నిరుద్యోగులు ఉద్యోగాలు రాక కుటుంబాన్ని పోషించుకోవడానికి డ్రైవర్ వృత్తిని ఎంచుకుంటు న్నారన్నారు. ట్రాన్స్‌పోర్టు డ్రైవర్ల సంక్షేమాన్ని మాత్రం ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు తరహాలో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలని ఏఐటీయూసీ పోరాటం చేస్తోందన్నారు. లీటరు డీజిల్, పెట్రోల్‌పై ప్రభుత్వాలు విదిస్తున్న సెస్సులో నుండి ఒక్క రుపాయి డ్రైవర్ల సంక్షేమ బోర్డుకు కేటాయించి డ్రైవర్ల సంక్షేమానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు, నుతనంగా యూనియన్ ఏర్పాటుచేసిన డ్రైవర్లకు ఏఐటీయూసీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్,నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,నగర అధ్యక్షులు చిరంజీవి,ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు సి.రాజు, లారీ డ్రైవర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటేష్, ఆటో యూనియన్ జిల్లా కోశాధికారి కృష్ణనాయక్, మినీ ఆటో డ్రైవర్స్ నాయకులు పాల్గొన్నారు.

జాతీయ ఫుట్‌బాల్ జట్టుకు ఆత్మకూరు క్రీడాకారిణి ఎంపిక

విశాలాంధ్ర-ఆత్మకూరు: ఆత్మకూరు గ్రామానికి చెందిన అనూష ఫుట్‌బాల్ ప్లేయర్ ఇంటర్నేషనల్ టీంకు ఎంపికైంది. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ తాను నిరుపేద కుటుంబానికి చెందిన దాన్ని అమ్మానాన్న కూలి పనికి వెళితే తప్ప పూట గడవడం చాలా కష్టమని, ఆర్‌డిటి ద్వారా ఈరోజు ఈ స్థాయికి వెళ్లానని ఆనందం వ్యక్తం చేసింది. ఆత్మకూరు జడ్పీహెచ్ హైస్కూల్లో చదువుకుంటూ ఆర్ డి టీ నాలుగు సంవత్సరాల నుంచి స్పోర్ట్స్ సెంటర్లో శిక్షణ తీసుకుకున్నట్లు తెలిపింది. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుకుంది.

విధుల డుమ్మా కొడుతున్న వీఆర్వో..

విశాలాంధ్ర-పామిడి: గ్రామ సచివాలయ ఉద్యోగులు రోజూ విధులకు హాజరై ప్రజల సమస్యలు పరిష్కరించాలి. అయితే కల్లుమడి గ్రామ సచివాలయంలో కొంతమంది ఉద్యోగులు మాత్రమే విధులకు హాజరయ్యారు. మిగతా వీఆర్వో విధులకు డుమ్మా కొట్టారు. గురువారం సాయంత్రం 5 గంటల సమయంలో సచివాలయంలో కనిపించారు. వీఆర్వో సార్ వచ్చారని వీఆర్ఏతో రైతులని పిలిపించి రాత్రి 7.30 సచివాలయంలో రైతు సమస్యలు పరిష్కరిస్తారు. నైట్ టైం పిలిపించడంతో మహిళ రైతులు వృద్ధులు, రైతులు ఇబ్బంది పడుతూ వీఆర్వో పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వివిధ పనుల ఉదయం పూట సచివాలయానికి వచ్చిన వారు నిరాశతో వెనుదిరిగారు.

'పది' విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల మెటీరియల్ అందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఆత్మకూరు: మండలం పరిధిలోని సనప జడ్పీ హైస్కూల్ పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరాములు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ అందించారు. బాగా చదువుకుని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం సుధా,స్కూల్ వైస్ చైర్మన్ నాగేంద్ర, నాగన్న, రఘునాథ్, ఆకుమల నాగరాజు,సూరి, ఉపాధ్యాయ బృందం గట్టు నాగరాజు, లలిత, హరిత, కవిత, చంద్రకళ, ప్రభాకర్ పాల్గొన్నారు.

జాతీయ రహదారి పనులను వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-శింగనమల : ఎన్.హెచ్ 544డి జాతీయ రహదారి పనులను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం శింగనమల మండలం కొర్రపాడు, శింగనమల క్రాస్ వద్ద, ముచ్చుకోట అటవీ భాగం చక్రాయపేట వద్ద నిర్మించనున్న ఫ్లైఓవర్ వద్ద ఎన్.హెచ్ 544డి జాతీయ రహదారి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్.హెచ్ 544డి పనులను ఎలాంటి ఆలస్యం కాకుండా సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అనంతపురం ఆర్డీఓ కేశవ నాయుడు, జాతీయ రహదారి అథారిటీ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ పాల్గొన్నారు.

కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు చర్యలు

విశాలాంధ్ర-ఉరవకొండ: రాష్ట్ర ప్రభుత్వం వచ్చే వారం నుండి ఏపీ మార్క్ ఫెడ్ వారి ఆధ్వర్యంలో ఉరవకొండలో కందులు కొనుకోలు కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి శుభకర్ తెలిపారు. శుక్రవారం స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణలో పంటను విక్రయించడానికి వచ్చిన రైతులతో ఆయన మాట్లాడుతూ దళారులకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర కంటే తక్కువకు పంటను విక్రయించవద్దని తెలిపారు. సాగు దిగుబడి అంశాలను రైతులతో చర్చించారు. ఏఈఓ భరత్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

విశాలాంధ్ర-యాడికి: రాయలచెరువు సమీపంలోని క్రిష్టిపాడు జాతీయ ప్రధాన రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు తీవ్ర గాయాల పాలయ్యారు. పోలీసులు తెలిపిన వివరాలు.. యాడికి మండల కేంద్రానికి చెందిన బుక్ స్టాల్ ధనపతి కుమారుడు సాయి, తన బొలెరో వాహనంలో గుత్తి నుండి స్వగ్రామం యాడికి వైపు వస్తుండగా కర్నూలు జిల్లా తుగ్గిలి మండలం చెన్నంపల్లె గ్రామానికి రాజు, సుమలత యాడికి గ్రామంలో తమ పనులు ముగించుకుని ద్విచక్ర వాహనంలో స్వగ్రామానికి వెళ్తుండగా క్రిష్టిపాడు గ్రామ సమీపంలో ఉన్న పెట్రోల్ బంక్ వద్ద బొలెరో వాహనం ఢీ కొట్టింది. దీంతో ద్విచక్ర వాహనంపై వెళుతున్న దంపతులు అక్కడి అక్కడే ప్రాణాలు కోల్పోయారు. బొలెరో వాహనంలో ప్రయాణిస్తున్న ధనపతి కుమారుడు సాయికి స్వల్ప గాయాలయ్యాయి.

తల్లికి వందనం పథకాన్ని ఈ విద్యా సంవత్సరానికే అమలుచేయాలి

- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు అర్ధనగ్న ప్రదర్శన

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన ఎన్నికల హామీ అయిన తల్లివందనం పథకాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచే అమలు చేయాలని శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యం లో అనంతపురం నగరంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట అర్ధనగ్న నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హనుమంతరాయుడు, కుళ్లాయిస్వామి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ముందు ప్రతిపక్ష హెూదాలో విద్యార్థులకు ఇచ్చిన హామీలైన తల్లికి వందనం, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న బోజనం అమలు చేయడంలో విఫలం చెందారని వారు విమర్శించారు. ఎన్డీయే అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ హామీలలో భాగంగా ప్రతి బిడ్డకు రూ.15వేల మా ప్రభుత్వం చెల్లిస్తుందని విద్యార్థులకు విద్యార్థుల తల్లితండ్రులకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం.. విద్యా సంవత్సరం ప్రారంభమై ఆరు నెలలు కావస్తున్నప్పటికీ ఇంతవరకు తల్లికి వందనంపై రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం సిగ్గు చేటన్నారు. మద్యం దుకాణాల టెండర్లపై వున్న శ్రద్ధ విద్యార్థులపై లేదన్నారు. నాన్నకు ఇంధనం మాత్రం సక్రమంగా ధరలు తగ్గింపులో ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకోవడం మంచిదే కానీ....తల్లికి వందనం ఇచ్చేటువంటి హామీను గాలికి వదిలేసి ఈ విద్యా సంవత్సరం ఇవ్వలేము వచ్చే సంవత్సరం ఇస్తామన్నారు మరి ఈ విద్యా సంవత్సరం చదువుతున్న విద్యార్థుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. తల్లితండ్రులు ప్రతి విద్యార్థికి రూ.15 వేలు వస్తుందన్న ఆశతో వాళ్ళ పిల్లలను చాలా వరకు కార్పొరేట్ విద్యాసంస్థల్లో చేర్పిస్తే ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నుండి చెయ్యి చూరిమచిందన్నారు. అధికారంలోకి రావడానికి ఇష్టం వచ్చినట్టు హామీలు ఇచ్చి హామీలు గద్దెనెక్కిన తర్వాత చేయమంటే ఏఐఎస్ఎఫ్ ఉద్యమ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్, మంజునాథ్ జిల్లా సహాయ కార్యదర్శి చందు నగర ప్రధాన కార్యదర్శి ఉమా మహేష్. నాయకులు రాజేష్ మంజు, అఖి, కార్తీక్, యశ్వంత్. తదితరులు పాల్గొన్నారు.

మోకాళ్లపై మున్సిపల్ కార్మికుల వినూత్న నిరసన

విశాలాంధ్ర-గుత్తి : మున్సిపల్ ఎదుట శుక్రవారం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మోకాళ్లపై వినూత్న నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సంఘం నాయకులు రాజా, ఆదినారాయణ మాట్లాడుతూ సమాన పనికి.. సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 36 ను అమలు చేయాలని, విధులు నిర్వహిస్తూ కార్మికుల కుటుంబంలో చనిపోతే కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను తమకు వర్తించేలా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియాకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎస్.రాజా, ఉపాధ్యక్షుడు ఎస్.మురళీ, కార్యదర్శి కె.రవి శంకర్, ఉప కార్యదర్శి కె.ఆదినారాయణ, ఉప కార్యదర్శి ఈ.నరసింహా, రాజ్ కుమార్,ముత్యాలు,సాధిక్,శేఖర్, బాబా,రామకృష్ణ, మధు, మహేష్, సభ్యులు. పారిశుద్ధ కార్మికుల అధ్యక్షుడు సూరి, కార్యదర్శి రామాంజనేయులు, ఉపాధ్యక్షుడు. మహేష్, సహాయ కార్యదర్శి సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

సాగులో ఉన్న భూములను రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయాలి

సిపిఐ మండల కార్యదర్శి పెద్దయ్య

విశాలాంధ్ర-పుట్లూరు: మండల పరిధిలోనిచింతకుంట గ్రామ రెవెన్యూ సదస్సులో తహసీల్దార్‌కు చింటుకుంట సిపిఐ శాఖ కార్యదర్శి పెద్దన్న ఆధ్వర్యంలో రైతులుసాగులో ఉన్న భూములు ఆన్లైన్ ఎక్కించాలని వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పుట్లూరు మండల కార్యదర్శి డి పెద్దయ్య మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కే.రామకృష్ణ ఆధ్వర్యంలో చింతకుంట గ్రామంలో బడుగు బలహీన వర్గాలల్లకు సాగు భూమి లేనందున చింతకుంట గ్రామ రెవెన్యూ పొలం నందు సర్వే నెంబరు 1 లో ప్రభుత్వ భూమి కొండ లో భూ పోరాటం చేసి సాగు భూమి లేని వారికి భూములు పంచడం జరిగినదని, 2014 నుండి సిపిఐ పలుమార్లు భూ పోరాటంలో సాగు ఉన్న రైతుల భూములు ఆన్లైన్‌లో ఎక్కించాలని అర్జీల రూపంలో ప్రభుత్వ అధికారులకు అనేకసార్లు విన్నవించుకోవడం జరిగిందని, సిపిఐ పార్టీ పోరాట ఫలితంగా 2017లో తాసిల్దార్ పోరాట భూముల వద్దకొచ్చి 24, మంది రైతుల పంటలు పరిశీలించి పసిలీలలో పంట నమోదు చేసి సాగు పట్టాలు ఇవ్వడం జరిగిందని, పంట నమోదు వరుసగా 2022 సంవత్సరంవరకు ఎక్కించారని గత వైస్సార్ ప్రభుత్వంలో 11 మంది రైతులకు ఆన్లైన్ ఎక్కించి పట్టాలు మంజూరు చేశారని, మిగతా రైతుల భూములు ఆన్లైన్ లో ఎక్కించలేదన్నారు. మిగతా రైతులసాగుభూములు పరిశీలించి ఆన్లైన్ ఎక్కించి పట్టా పాస్ పుస్తకం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు ధనాంజనేయులు, కుల్లాయప్ప,నారాయణ, బాల రంగప్ప, నారాయణమ్మ, లక్ష్మీదేవి, కుల్లయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు వెంటనే చెల్లించాలి

ఎస్టీయు డిమాండ్

విశాలాంధ్ర-అనంతపురం రూరల్ : రాష్ట్రంలో, జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సంబంధించిన బకాయిలను వెంటనే చెల్లించాలని అనంతపురం జిల్లా ఎస్టీయు కమిటీ శుక్రవారం పెద్దపప్పురు మండలంలోని సభ్యత్వ సేకరణ కార్యక్రమంలో భాగంగా డిమాండ్ చేసింది. ఎస్టియు జిల్లా అధ్యక్షుడు ఎస్.రమణారెడ్డిమాట్లాడుతూ ప్రభుత్వంలో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు ఆర్థిక పరమైన అంశాలకు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారని తక్షణమే ఐఆర్‌ను 30 శాతం ఇవ్వాలని, పిఎఫ్ లోన్లు ఫైనల్ పేమెంట్‌లు ఏపిజిఎల్ఐ లోన్లు ఫైనల్ పేమెంట్లు ఆర్జిత శెలవుల నగదు బకాయిలు వెంటనే ఇవ్వాలన్నారు. జిబివి లలో పని చేస్తున్న స్టాఫ్‌కు, సమగ్ర శిక్ష లో పని చేస్తున్న స్టాఫ్‌కు ఎమ్‌టిఎస్‌ను అమలుచేయాలన్నారు. 98, 2008 ఎమ్‌టిఎస్ ఉపాధ్యాయులకు 62 సంవత్సరాలు సర్వీస్ పెంచి రెగ్యులర్ చేసి, మోడల్ స్కూలు ఉపాధ్యాయులకు జూనియర్ కాలేజీలలో ప్రిన్సిపాల్‌లుగా పదోన్నతి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. రామాంజినేయులు, రాష్ట్ర కార్యదర్శి కె.చంద్రశేఖర్, జిల్లా నాయకులు శివచంద్ర ప్రసాద్ మండల నాయకులు ఓబులేసు, ఆది నారాయణ, నరసింహా రెడ్డి, పరమేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

వ్యవసాయ రంగం వైపు కూడా యువత రావాలి

-విద్యా వైజ్ఞానిక సదస్సులో ఎమ్మెల్యే పరిటాల సునీత..

విశాలాంధ్ర-రాప్తాడు: చదువంటే కేవలం ఇంజనీరింగ్, మెడిసిన్ మాత్రమే కాదని.. ఇంకా చాలా రంగాల్లో రాణించే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు ఏపీ మోడల్ పాఠశాలలో అనంతపురం జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన - 2025కు కలెక్టర్ వినోద్ కుమార్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎంఎల్సీ మంగమ్మ, డీఈఓ ప్రసాద్ బాబుతో కలిసి హాజరయ్యారు. విద్యా వైజ్ఞానిక ప్రదర్శన విజేతలుగా నిలిచిన 6మంది విద్యార్థులకు పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ తరుపున రూ.లక్ష ప్రోత్సాహకం ప్రకటించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏదైనా పోటీల్లో పాల్గొంటే మన శక్తి మేర కష్టపడి మన ప్రతిభ చూపాలన్నారు. తాను అనుకోని పరిస్థితుల్లో రాజకీయాల్లోకి వచ్చానని.. ఆ రోజు భర్తను కోల్పోయి, పిల్లలు కూడా ఇబ్బందులు పడే పరిస్థితుల్లో కఠినమైన పరిస్థితుల్ని చూశానన్నారు. అప్పుడు కష్టాలు తట్టుకున్నాను కాబట్టే నేడు నిలబడ్డానన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంచుకోవాలన్నారు. ఏదో కష్టపడి చదివితే సాఫ్ట్ వేర్ ఇంజనీరో, డాక్టరో కావచ్చన్న అభిప్రాయం చాలా మందిలో ఉందన్నారు. వ్యవసాయం గురించి మనం తినే తిండి గింజలు ఎలా వస్తాయో కూడా యువతకు తెలియకుండా పోతోందని, ఆ రంగంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. మోడల్ స్కూల్లో సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులు కేటాయించాలని కలెక్టర్‌తో పాటు ఎంపీ అంబికాను కోరగా.. ఆయన వెంటనే ఎంపీ ల్యాడ్స్ నుంచి రూ.5లక్షలు ప్రకటించారు. అనంతరం కలెక్టర్, ఎంపీలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- ప్రతి కార్యకర్తను దేవుడిలా భావిస్తా ..
- నియోజకవర్గాన్ని ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతా..
- ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

విశాలాంధ్ర, కదిరి : ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రతి కార్యకర్త దేవుడిలా భావిస్తానని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని పీవీఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఆరు నెలల కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో మూడు హామీలు అమలు చేసారని మిగిలిన వాటిని త్వరలో అమలు జరుగుతుందని తెలిపారు. వైసీపీ పాలనలో 5 సంవత్సరాలలో ఒక్క పని పూర్తి చెయ్యలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే నాయకునికి నాయకత్వ లక్షణాలు ఉండాలని రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేసే ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇప్పటికే 18 కోట్ల రూపాయలతో గ్రామాల్లో అభివృద్ధి పనులను ప్రారంభించామని తెలిపారు. త్వరలో కదిరి రాయచోటి రోడ్డు పనులు దాదాపు 24 కోట్ల పూర్తి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని చెరువులకు హంద్రీనీవా నీళ్ళు తలుపుల, ఎన్ పి కుంట మండలాలకు అందిస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుకు దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో వైసీపీ నాయకులు భూదందాలు చేసి ఊరు వదిలి పారిపోయారని ఎద్దేవ చేశారు. భవిష్యత్తులో నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్రంలోనే కదిరి తాలూకాను అభివృద్ధిలో ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతానని పార్టీ నాయకులు కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాలకు చెందిన టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-పుట్టపర్తి: పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక గణేష్ కూడలిలోని సిపిఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సీపీఐ ఏపీ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు మంజూరు చేసి,ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం రూ.5 లక్షలకు పెంచి మంజూరు చేయాలన్నారు. గతంలో సిపిఐ పార్టీ ఇంటి స్థలాల కోసం పెద్దఎత్తున ధర్నా చేశామని, అప్పటి పోరాట ఫలితం చంద్రబాబు దృష్టికి వెళ్లడంతో పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని రెవెన్యూ అధికారు లను ఆదేశించారన్నారు. జనవరి 2 నుంచి నిరసన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ నిరసన కార్యక్రమాలను జనవరి 10వ తేదీ వరకు కొనసాగించాలన్నారు . పేదల చేత వ్యక్తిగత అర్జీలు పూర్తి చేసి అన్ని గ్రామ/వార్డు సచివాలయాలలో సమర్పించి, ఆందోళన చేపట్టాలన్నారు. అన్ని మండల కేంద్రంలో ఈ కార్యక్రమం జయప్రదం చేయడానికి అన్ని జిల్లాల్లో పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకత్వం కృషి చేసి విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు, పట్టణ కార్యదర్శి వినోద్ యాదవ్, నల్లమడ కార్యదర్శి వెంకట రమణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుళ్లాయప్ప, బాలస్వామి, తాడిమర్రి మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ, వ్యకాసం నాయకులు సన్న పెద్దన్న, నాగభూషణం, చౌడప్పపాల్గొన్నారు.

పౌరసరఫరాల గోడౌన్‌లో లోపాలు తలెత్తరాదు.. : ఆర్డీఓ మహేష్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బత్తలపల్లి రోడ్ మార్కెట్ యార్డులో గల పౌరసరఫరాల గోడౌన్‌ను ఆర్డీవో మహేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోడౌన్‌లో ఉన్న నిత్యావసర సరుకులను పరిశీలించారు. రికార్డు లను తనిఖీ చేసి స్టాకు నిల్వ, విక్రయ నిల్వలను పరిశీలిం చారు. ప్రభుత్వ ఆదేశాల మేరకే స్టోర్లకు తగిన నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని, ఎక్కడ ఇటువంటి పొరపాట్లకు తావివ్వ రాదని ఆదేశించారు. ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతపరచ డానికి అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని తెలిపారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

విశాలాంధ్ర-కదిరి : కదిరి బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శేషం మహేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శేషం మహేంద్ర మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జననం (1831 జనవరి 3 - మరణం 1897 మార్చి 10) భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి అన్నారు. నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య కుల మత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి తెలిపారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించి,కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేశారని, పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని సావిత్రిబాయి ఆశయాలతో విద్యార్థినిలు ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ టౌన్ సెక్రటరీ నవీన్,సాయి, కృష్ణహరి, నవ్య, కవితా, దీప్తి, కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు చెల్లించండి

విశాలాంధ్ర-ధర్మవరం : మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు వెంటనే జీతాలను చెల్లించాలని కోరుతూ సిఐటీయూ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ జే వి. రమణ, కో కన్వీనర్ అయూబ్‌కాన్, మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేష్, ఇంజనీరింగ్ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, అనిల్, పారిశుద్ధ్య కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బాబు, ముకుంద ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. గత 16 రోజుల సమ్మె కాలంలో ఒప్పంద జీవో కాపీలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత 25 సంవత్సరాల నుండి పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తెలిపారు. అవుట్ ఓర్సింగ్‌లో పనిచేస్తున్న కార్మికులకు పెర్మనెంట్ చేయాలని జీవో నెం 36 ప్రకారం జీతాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ కి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాల సభ్యులు తీసుకున్న చెల్లిస్తేనే కొత్తగా రుణాలు వస్తాయి

ఎమ్మెల్యే పరిటాల సునీత

విశాలాంధ్ర-రామగిరి : నియోజకవర్గంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలు నిర్ణీత సమయంలో చెల్లించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. శుక్రవారం డ్వాక్రా సంఘం మహిళలతో సమావేశం నిర్వహించారు. ఇటీవల రామగిరి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి మండలాల్లో స్వయం సహాయక సంఘాల సభ్యుల్లో కొందరు తీసుకున్న రుణాలు చెల్లించకుండా,పైగా ఎమ్మెల్యే చెప్పారని అందుకే చెల్లించడం లేదని ప్రచారం ఎక్కువగా సాగుతోందన్నారు. ఇలాంటి ప్రచారాలు ఎవరూ నమ్మవద్దన్నారు. మూడు మండలాల్లో మొత్తం 3003 స్వయం సహాయక సంఘాలు ఉండగా ఇందులో ఏ గ్రేడ్ 1871, బీ గ్రేడ్ 945, సీ గ్రేడ్ 182 ఉన్నాయన్నారు. రుణాలు చెల్లించని గ్రూపులు సీ గ్రేడ్ లోకి వెళ్లాయని దీని వలన వారు నష్టపోయి భవిష్యత్ లో వారికి రుణాలు వచ్చే అవకాశం లేదన్నారు. స్త్రీ నిధి, ఉన్నతి వంటి పథకాల కింద కేవలం రూపాయి వడ్డీకే రుణాలు, ఎస్సీ, ఎస్టీలకు సున్నా వడ్డీకే రుణాలు అందిస్తోం దన్నారు. కొంత మంది యానిమేటర్స్ స్వయం సహాయక సంఘాలకు ఈ విషయాలపై అవగాహన కల్పించడంలో విఫలమవుతున్నారన్నారు. స్వయం సహాయ సంఘాల సభ్యులకు ఎప్పటికప్పుడు చెల్లించాల్సిన రుణాలు, కొత్తగా వచ్చే వాటి గురించి తెలియజేయాలన్నారు. క్రమం తప్ప కుండా చెల్లింపులు చేసి ఆర్థిక స్వాలంబన దిశగా అడుగులు వేయాలని ఎమ్మెల్యే సూచించారు.

ఎమ్మెల్యే చేతుల మీదుగా ఎస్టీయూ స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-నంబులపూల కుంట : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల కోసం ఎస్టియు రూపొం దించిన స్టడీ మెటీరియల్‌ని స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ చేతుల మీదుగా శుక్రవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్‌టీయూ రూపొందించిన 10 తరగతి స్టడీ మెటీరియల్ గీర్వాణి స్వచ్ఛంద సంస్థ సహకారంతో విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం మంచి పరిణామ అన్నారు. ఒకవైపు ఉపాధ్యాయుల హక్కుల కోసం, సమస్యల సాధన కోసం పోరాడుతూనే మరోవైపు దాతల సహకారంతో ఇలాంటి విద్యార్థులకు ఉప యుక్తమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు హరి ప్రసాద్‌రెడ్డి, జిల్లా గౌరవాధ్య క్షులు రామాంజులు యాదవ్ మాట్లాడుతూ ఎంతోమంది నిపుణులతో రూపొందించిన స్టడీ మెటీరియల్ విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గీర్వాణి స్వచ్ఛంద సంస్థ నుండి గంగశేఖర్, ఎమ్మార్వో, ఎండిఓ, ఎంఈఓ సుబ్బిరెడ్డి, హెచ్ఎం శిరీష, జిల్లా కౌన్సిలర్ రమణ నాయక్, రహీం, గోవర్ధన్‌రెడ్డి, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా పల్లకి సేవ..

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని తొగట వీధిలో గల శ్రీ శాంత కళ చౌడేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారికి పల్లకి సేవలు కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా జరుపుకున్నారు. తొలుత అమ్మ వారికి అర్చకులు ప్రత్యేక పూజలు, అర్చనలు, వివిధ అభిషేకాలను నిర్వహించారు. అమ్మవారిని తొలుత వివిధ పూల మాలలతో, వివిధ ఆభరణాలతో అలంకరించిన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. తదుపరి అమ్మవారిని ఓ ప్రత్యేకమైన పల్లకి లో ఆసీను చేసి ఆలయ ఆవరణములోని ఊరేగింపు నిర్వహిం చారు. అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

ఏపీ చేనేత కార్మిక సంఘం లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరం : ఆంధ్రప్రదేశ్లోని చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకే ఏపీ చేనేత కార్మిక సంఘం లక్ష్యంగా పని చేస్తోందని, స్వాతంత్రం వచ్చి ఏళ్లు గడిచిన చేనేత పరిశ్రమను నమ్ముకున్న చేనేత కార్మికులకు న్యాయం జరగడం లేదని, నిరంతరం చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకే ఏపీ చేనేత కార్మిక సంఘం పనిచేస్తుందని శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, ధర్మవరం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి ముసుగు మధు తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణ చేనేత కార్మిక సంఘం నాయకులు, చేనేత కార్మికుల నడుమ 2025 ఏపీ చేనేత కార్మిక సంఘం క్యాలెండర్లను వారు పట్టణంలోని బత్తలపల్లి రోడ్డు, కదిరి రైల్వే గేటు వద్ద గల నేతన్న విగ్రహం వద్ద విడుదల చేశారు. అనంతరం చేనేత కార్మికులకు, నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ చేనేత కార్మికులు, చేనేత కార్మిక సంఘం నాయకులు నడుమ ఈ నూతన క్యాలెండర్ విడుదల చేయడం శుభ పరిణామం అని తెలిపారు. ఈ క్యాలెండర్ ప్రతి చేనేత కార్మికునికి చైతన్యాన్ని కలిగించేందుకు తోడ్పడుతుందని తెలిపారు. నేడు భారతదేశంలోని ధర్మవరం పట్టుచీరలకు ఒక ప్రత్యేక స్థానం ఉందని, ధర్మవరంలో నేసే వస్త్రానికి చరిత్ర తో పాటు సాంప్రదాయం దేశముతో ముడిపడి ఉందని తెలిపారు. స్వాతంత్రం వచ్చి ఏళ్ళు గడిచిన చేనేత పరిశ్రమలో మార్పు రాలేదని, అభివృద్ధి జరగలేదని, పాలకవర్గాలు, ప్రభుత్వాలు మారినా కూడా చేనేత పరిశ్రమ మరుగున పడిపోవడం దారుణమని తెలిపారు. పవర్‌లూమ్స్ మగ్గాలు రావడంతో, చేనేత కార్మికుల జీవన ఉపాధి ప్రశ్నార్థకంగా మారిందని, ఉపాధి కోల్పోవడం, చేసిన అప్పులు తీర్చలేక పోవడం, నేసిన చీరకు గిట్టుబాటు ధర లేకపోవడం వలన నేడు కార్మికులు ఆకలి చావులతో, ఆత్మహత్యలతో చనిపోవడం నిజంగా దురదృష్టకరమని తెలిపారు. ఇంత జరుగుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చలనం లేక పోవడం దారుణం కాదా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తదుపరి చేతి వృత్తిదారుల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు జింకా చలపతి, ధర్మవరం నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నారాయణ, జిల్లా చేనేత అధ్యక్షులు పోలా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత ఉన్నా కూడా ఇంతవరకు చేనేతల సమస్యలపై, వారి అభివృద్ధిపై, వారి జీవనోపాధిపై చర్చించిన పాపాన పోలేకపోవడం దారుణం కాదా అని ప్రశ్నించారు. 200 యూనిట్ విద్యుత్తును ఉచితం గా పంపిణీ చేయాలని, ఉపాధి భద్రత వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు. కనీసం ధర్మారం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, పెనుకొండ ఎమ్మెల్యే, మంత్రి సవిత చేనేత పరిశ్రమను కాపాడుకునేం దుకు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, మహదేవన్, కమతం కాటమయ్య, రవి కుమార్, రమణ, చెన్నంపల్లి శ్రీనివాసులు, శ్రీధర్, బాల రంగయ్య, శ్రీనివా సులు, సురేష్, వీరనారప్ప, కేశవ, నరసింహులు, మల్లికా ర్జున, వెంకటరమణ, శివ, చంద్రమోహన్, నాగేంద్ర, రామ కృష్ణ, కొండ, ఏఐవైఎఫ్ సకల రాజా పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎస్సై

విశాలాంధ్ర-తలుపుల: నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన స్థానిక ఎస్సై నరసింహుడు ఈ సందర్భంగా మాట్లాడుతూ విశాలాంధ్ర క్యాలెండర్ అద్భుతంగా సీనరీస్ తో విశాలాంధ్ర క్యాలెండర్ ఉందన్నారు. విశాలాంధ్ర పత్రిక కూడా నిరంతరం పేదల ప్రజల కోసం నిజాన్ని నిర్భయంగా రాస్తూ మంచి పత్రికని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తలుపుల భారత కమ్యూనిస్టు సిపిఐ స్థానిక నాయకులు మండల కార్యదర్శి ఈశ్వరయ్య, జిల్లా కౌన్సిలర్ సభ్యుడు ఎల్వి రమణ, అంజిన, బాబు కార్యకర్తలు పాల్గొన్నారు.

సైన్స్‌ఫెయిర్‌లో పులేరు విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-గోరంట్ల : పులేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయికి సైన్స్ ఫెయిర్ పోటీలకు ఎంపికయ్యారు. నేడు పుట్టపర్తి సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ నందు ఉత్తమ ప్రాజెక్ట్‌గా ఎంపికైనట్లు గైడ్ టీచర్ గంగాధరప్ప తెలిపారు, స్మార్ట్ ఎలక్ట్రికల్ సిస్టం అనే అంశంపై 9 వ తరగతి విద్యార్థినులు హర్షిత. కావ్యశ్రీ ప్రాజెక్ట్‌ను ప్రదర్శించారు. వారిని సైన్స్ ఉపాధ్యాయులు గంగాధర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈశ్వర ప్రసాద్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

వేంపల్లె షరీఫ్ కథలు శ్రామిక జీవుల వ్యథలు

విశాలాంధ్ర-పెనుకొండ : స్థానిక యం.క్యూ.ఏ గ్లోబల్ ట్రస్ట్‌లో జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో సజీరసం పెనుకొండ నియోజకవర్గ అధ్యక్షులు కోగిర జయచంద్ర అధ్యక్షతన పుస్తక పరిచయ సభ జరిగింది. కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత డా.వేంపల్లె షరీఫ్ రచించిన చారల పిల్లి కథల పుస్తకం పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ సభకు సజీరసం అధ్యక్షులు జాబిలి చాంద్ బాషా, యోగ గురువు రవిశంకర్ గురూజీ, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు,గ్లోబల్ ట్రస్ట్ అధ్యక్షులు కలీముల్లా అతిథులుగా హాజరయ్యారు.అధ్యక్షులు జాబిలి చాంద్ బాషా మాట్లాడుతూ డాక్టర్ వేంపల్లి షరీఫ్ కథలు నేటి సామాజంలోని బడుగు బలహీన వర్గాల జీవన వ్యథలు అనిఅన్నారు. దేశ సౌభ్రాతృ త్వాన్ని పెపొందించే లా ఈ పుస్తకంలోని కథలలో మనం గమనించవచ్చు. సామరస్యత, మతసామరస్యం లాంటి అంశా లన్నీ అచ్చుగుద్దినట్లు ఈ పుస్తకంలో మనకు కనిపిస్తా యన్నారు. కథలలోని పాత్రలు బడుగు బలహీన వర్గాల వెదలుగా మనకు కనిపిస్తాయి అన్నారు. రచయిత వేంపల్లె షరీఫ్ మాట్లాడుతూ నేను పుట్టి పెరిగిన మా ఊరు, మా ప్రాంతపు ప్రజలు, మా.పల్లె భాష, నా చుట్టూ ఉన్న పరిస్తితులు కథలు రాయడానికి ప్రేరణ అని అన్నారు.ప్రధాన కార్యదర్శి శివన్న, రవిశంకర్ గురూజి మాట్లాడుతూ.చారల పిల్లి పుస్తకంలో అంతర్లీనంగా ఒక వాస్తవికత, దాన్నుంచి సమాజానికి ఒక సందేశం ఉందన్నారు. సామాజిక సేవకులు మూర్తి, నారాయణ స్వామి. క్రిష్టఫర్, అహమది, జాన్ ప్రియ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

యువర్స్ ఫౌండేషన్ వార్షికోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని కొత్తపేటలో గల ఉషోదయ ఉన్నత పాఠశాలలో యువర్స్ ఫౌండేషన్ 11వ వార్షికోత్సవ వేడుకలు అధ్యక్షులు షీలా నాగేంద్ర ,ఉపాధ్యక్షులు సుకుమార్, కార్యదర్శి జయరాం, సహకార దర్శి గౌరై రమేష్ బాబు, కోశాధికారి వంకదారి మోహన్, పిఆర్ఓ రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం యువర్స్ ఫౌండేషన్ కమిటీ వారు మాట్లాడుతూ ఉచిత మెగా కంటి వైద్య శిబిరాలు, ప్రతి గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం, రక్తదానం, నేత్రదానం నిర్వహిస్తు న్నామని తెలిపారు. ఆలయాలకు, పాఠశాలలకు దాత రామచంద్ర గుప్తా 120 ట్యాంకులను ఇవ్వడం జరిగిందన్నారు.ార్యక్రమంలో సభ్యులు డాక్టర్ సుబ్బారావు, చాంద్ బాషా, స్టార్ ఖలీల్, మల్లికార్జున, రామాంజి, పల్లా లక్ష్మీనారాయణ, చింతా శ్రీనివాసులు, పోలా ప్రభాకర్ పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-రొళ్ల : మండల పరిధిలోని రత్నగిరి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఉజ్జినిపురం చెందిన సరోజమ్మకు రూ.25వేలు పంట సాగు పెట్టు బడి సాయం కింద ఇంచార్జి తహసీల్దార్ షేక్షవాలి,తెదేపా మండల కన్వీనర్ దాసిరెడ్డి,మాజీ ఎంపిపి కృష్ణప్ప చేతుల మీదుగా చెక్ రూపంలో అందజేశారు సరోజమ్మ భర్త రైతు మల్లప్ప 2015 జూన్ 9వ తేదీన ఆత్మహత్య చేసుకున్నాడు.నష్ట పరిహారం కింద అప్పటి ప్రభుత్వం రూ.7.50 లక్షలు మంజురు చేసింది.అందులో రూ.5లక్షలు భాదితురాలుకు అందించారు మిగిలిన రూ.2.50లక్షలు వ్యవసాయం పెట్టు బడి కోసం తహసీల్దార్, బాధితురాలి ఇద్దరి పేరు మీద జాయింట్ ఖాతాలో డిపాజిట్ చేశారు.

వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

విశాలాంధ్ర-నల్లమాడ : మండలంలోని పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు పదిలో వందకు వంద శాతం మార్కులు సాధించాలని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం మండలంలోని రెడ్డి పల్లి రామాపురం అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం వడ్డించాలని అధికారులకు సూచించారు. అనంతరం నల్లమాడ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశాకి ముఖ్య అతిథిలుగా హాజరై మాట్లాడారు. విద్యుత్ తదితర సమస్యలపై సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఎమ్మెల్యే దృష్టికి తెలిపారు. సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు. ఆర్‌డిటీ కార్యాలయంలో ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు అవార్డు పురస్కారాలు అందజేశారు. ఎంపీపి సునితాబాయి, జెడ్పీటీసీ సభ్యుడు రామచంద్రారెడ్డిరెడ్డి, ఎంపీడీవో రాబర్ట్ విల్సన్, తహశీల్దార్ రంగనాయకులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికడదాం..

విశాలాంధ్ర - అగళి : బాల్య వివాహాలను అరికట్టేందుకు గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన మరింతగా పెంపొందించే దిశగా కృషి చేయాలని సిడిపిఓ నాగమల్లేశ్వరి పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం కిశోరి వికాసం పై మండల స్థాయి శిక్షకుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి సిడిపిఓ నాగమల్లేశ్వరి ఎంపీడీవో యాదవేంద్ర ఎంఈఓ 2 చంద్రశేఖర్ నాయుడు డాక్టర్ గాయత్రి ఏపీఎం సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కొరవడి బాల్యవివాహాలు జరుపుతుంటారని అలాంటి వారిని ముందస్తుగా గుర్తించి వెంటనే మా దృష్టికి తీసుకువస్తే బాల్య వివాహాలు కట్టడికి చర్యలు చేపట్టుతామన్నారు.18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం చేయాలని అలా కాకుండా 18 సంవత్సరాలు లోబడిన వారికి వివాహం జరిపిస్తే చర్యలు తప్పావన్నారు. ఎపిఎం సురేష్ మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులకు గ్రూపుకు 2.5 లక్షలు వరకు రుణాలు అందిస్తున్నామని రుణాలు పొంది ఆర్థికంగా ఎదగాలని తెలిపారు.

శ్రీశైలానికి రెండు నూతన బస్సులు ప్రారంభం

విశాలాంధ్ర-మడకశిర : ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. శుక్రవారం స్థానిక పట్టణంలోని వైయస్సార్ కూడలి వద్ద మడకశిర నుండి శ్రీశైలానికి వెళ్లడానికి రెండు నూతన బస్సులను ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిరోజు శ్రీశైలానికి రెండు బస్సులు రాకపోకలు జరుగుతాయని నియోజకవర్గ ప్రజలు దీనిని గమనించాలన్నారు. గత కొంతకాలంగా శ్రీశైలానికి బస్సుల సౌకర్యం సరిగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని తన దృష్టికి ప్రజలు తీసుకొచ్చారని దీంతో ఎమ్మెల్యే ఆర్టీసీ అధికారులతో మాట్లాడి శ్రీశైలానికి బస్సుల సౌకర్యం కల్పించినట్లు మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,డిపో మేనేజర్,తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

8న అంబేద్కర్, జగజ్జీవన్ రావు విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర-అమరాపురం : మడకశిర మండలం బేగార్లపల్లి గ్రామంలోఈ నెల 8న జరిగే అంబేద్కర్, జగజ్జీవన్‌రావు విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి మండలం లోని అన్ని గ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని టీడీపీ మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్పీటీసీ నరసింహమూర్తిలు కోరారు. టీడీపీ కార్యాలయంలో మాట్లాడుతూ కార్యక్రమానికి రాష్ట్రస్థాయి మంత్రి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు.

మహిళాభివృద్ధికి కృషి చేసిన మహనీయురాలు

విశాలాంధ్ర- హిందూపురం : పట్టణంలోని బాలాజీ కళాశాలలో శుక్రవారం సావిత్రిబాయిపూలె 194 వ జయంతి, యమ్ఎస్ఎఫ్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు రవికుమార్, ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నివర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలాజీ కళాశాల ప్రిన్సిపాల్ వీరభద్రప్ప హాజరై వారు మాట్లాడుతూ, సావిత్రిబాయి మహిళ విద్య అభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారురాలు కుల వ్యవస్థని వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప మహనీయురాలు అని మాట్లాడారు. భారత్ కిసాన్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సోమశేఖర్ రెడ్డి, దళిత సమైక్య జిల్లా అధ్యక్షులు నారాయణ, ఎంఎస్ఎఫ్ నాయకులు అనిల్ పాల్గొన్నారు.

గర్భిణీలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తప్పక పాటించాలని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు చిన్న తంబి చిన్నప్ప, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక తెలిపారు. శుక్రవారం పట్టణంలోని కొత్తపేటలో గల అర్బన్ హెల్త్ సెంటర్లో గర్భిణీ స్త్రీలకు పండ్ల పంపిణీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కుటుంబంలోని సభ్యులందరూ కూడా గర్భిణీ స్త్రీలు ఉన్నప్పుడు వారికి సహాయ సహకారాలను అందిస్తూ నెలవారి ఆరోగ్య పరీక్షలను, టీకాలను తప్పక వేయించాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని, ఎటువంటి టెన్షన్ పడరాదని తెలిపారు. ఈ కార్యక్రమానికి దాతగా మానవతా సంస్థ డైరెక్టర్ రామకృష్ణ మనవడు తన్వీక్ నందన్ పుట్టినరోజు సందర్భంగా వితరణ ఇవ్వడం పట్ల వారు కృతజ్ఞతలను తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వేణుగోపాల్ , కార్యదర్శి మంజునాథ్, కోశాధికారి చంద్రశేఖర్, సభ్యులు రామకృష్ణ పాల్గొన్నారు.

స్త్రీవాద ఉద్యమ స్థాపికురాలు సావిత్రి పూలే

విశాలాంధ్ర-ధర్మవరం: భారతదేశ చరిత్రలో భారతదేశ స్త్రీవాద ఉద్యమానికి మార్గదర్శకురాలిగా సావిత్రి పూలే పరిగణించబడుతారని వివేకానంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ కారణం హర్ష వర్ధన్ తెలిపారు. శుక్రవారం సావిత్రీ బాయి పూలే జయంతిని స్థానిక వివేకానంద డిగ్రీ కళాశాలలో కేకు కట్ చేసి విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మహారాష్ట్రలో తన భర్త జ్యోతిబా పూలేతో కలిసి భారతదేశంలో మహిళల హక్కులను మెరుగుపరచడంలో సావిత్రిబాయి పూలే కీలక పాత్ర పోషించారని, కులం, లింగం ఆధారంగా ప్రజల పట్ల వివక్ష అన్యాయమైన ప్రవర్తనను రద్దు చేయడానికి కృషి చేసారని తెలిపారు. మహిళల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని మహిళలకు, విద్యార్థినులకు ప్రత్యేక కళాశాలలు కూడా ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి రమేష్,అధ్యాపకులు శ్రీనివాసులు, శిరీష బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 04, జనవరి 2025

నేరం చేస్తే.. శిక్ష తప్పదు

- చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరు...
- జిల్లాలో పెరుగుతున్న శిక్షలు..
- నేరస్తులో వణుకు : ఎస్పీ పి.జగదీష్

విశాలాంధ్ర-అనంతపురం క్రైం : సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్షలు నుండి తప్పించుకోలేరని ఎస్పీ జగదీష్ స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో వివరించారు. పోలీసులు, ప్రాసిక్యూషన్ శాఖలు వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్షలు పడేలా చేస్తామన్నారు. క్షణికావేశంలో చేసిన నేరాలకైనా, శిక్షలు తప్పవని అందరూ గమనించాలని హెచ్చరించారు. 2024లో జిల్లాలో జరిగిన పలు సంఘటనలను ఎస్పీ గుర్తుకు చేశారు.ఇటీవల జిల్లాలో వివిధ కోర్టుల జడ్జిలు వెలువరించిన తీర్పులు పరిశీలిస్తే నేరస్తులలో తప్పకుండా మార్పు వస్తుందన్నారు.నేర నిరోధన, నేర పరిశోధన అనే అంశాలు విధి నిర్వహణలో అత్యంత కీలకమని అన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, నేరాలు దర్యాప్తు చేసే సందర్భాల్లో అత్యాధునికమైన టెక్నాలజీ వినియోగంతో నే ఆధారాలతో పకడ్బందీగా సేకరించవచ్చు అన్నారు. నేరాల్లో దర్యాప్తు చేసి సాక్ష్యాలను కోర్టులో ప్రవేశపెట్టినప్పుడు చట్టం నుండి తప్పించుకోకుండా నిందితులకు కఠిన శిక్షలు పడతాయన్నారు. అలాంటప్పుడు నేరస్తుల్లో నేరం చేస్తే శిక్ష పడుతుందనే భయం నేరస్తులకు ఏర్పడుతుందన్నారు. చాలా కేసుల్లో నిందితులకు యావజ్జీవ శిక్షలు, ఇతర శిక్షలు పడుతుండటం వల్ల నేరస్తుల్లో గుబులు ప్రారంభమయ్యిందని, గడచిన ఏడాది కాలంలో జరిగిన కేసుల్లో సుమారు 900 పైగా కేసుల్లో శిక్షలు పడ్డాయాన్నారు. వీటిలో రెండు జీవిత కాలాల యావజ్జీవ శిక్షలు - 01, యావజ్జీవ శిక్షలు - 11...పదేళ్ల శిక్షలు-02... ఏడేళ్ల శిక్షలు-03... ఐదేళ శిక్షలు-05... మిగితావి మూడేళ్లు, అంతకటే తక్కువ శిక్షలు - 59... మిగితావి 900 పైగా కేసుల్లో తీర్పులు వెలువడ్డాయన్నారు. సంఘటన జరిగిన తక్షణమే ఘటనా స్థలంలోని సాక్ష్యాలు, ఆధారాలు చెడిపోకుండా సేకరించి నిక్షిప్తం చేయడం, శాస్త్రీయ పద్ధతుల్లో దర్యాప్తు సాగడం, సాంకేతికత జోడించడం, కేసుల్లో ట్రయల్ త్వరగా పూర్తి చేయించడం, కోర్టుల్లో సాక్షులను ప్రవేశపెడుతూ తీర్పులు కూడా త్వరగా వచ్చే విధంగా పోలీసులు కృషి చేస్తున్నారని తద్వారాన్ని నేరస్తులకు శిక్షలు పడుతున్నాయని గుర్తు చేశారు.గ్రామంలో ఆధిపత్యం చెలాయించడానికి నేర ప్రవృత్తిని ఎంచుకున్న ఒక కుటుంబం ఏకంగా రెండు జీవిత కాలాల శిక్షలు అనుభవిస్తోంది. అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామానికి చెందిన దెయ్యం శివారెడ్డి హత్య కేసులో 7 మందికి రెండు అదును కోసం ఎదురు చూసి 30-03-2018 తేదీ పొలం వెళ్లి ఇంటికి తన కొడుకు భానుప్రకాష్ రెడ్డితో పాటు టూవీలర్ ప్రాసిక్యూషన్ అధికారులచే గట్టి వాదనలు వినిపించడంతో నేరం రుజువయ్యి ఏడుగురికి రెండు జీవితకాలల కఠిన కారాగార శిక్ష పడిందని గుర్తు చేశారు.

విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరం

విశాలాంధ్ర-నంబులపూలకుంట: శుక్రవారం స్థానిక జడ్పీ హైస్కూల్ నందు రోబోటిక్ సెంటర్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించడానికి రోబోటిక్ సెంటరును ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమని తెలిపారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు ఆన్ లైన్ క్లాసులంటూ మొబైల్,ట్యాబ్ లను వినియోగిస్తున్నారని తెలిపారు. ఇది మంచి విషయమే కానీ టెక్నాలజీ దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులు,ఉపాధ్యాయులదే అని పేర్కొన్నారు. రోబోటిక్ సెంటర్ దాత రెబ్బా హరిప్రసాద్,రెబ్బా ధృవ్ లను అభినందించారు. కార్యక్రమంలో ఎంఈవో సుబ్బిరెడ్డి,ఎంపిడివో అంజినప్ప, తహసీల్దార్ దేవేంద్ర నాయక్,ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు హరి ప్రసాద్, ప్రధానోపాధ్యాయురాలు శిరీష,ఈవోఆర్డీ మాధవ రెడ్డి,తెదేపా నాయకులు దండే రవి,అంజనప్ప నాయుడు,పాలగిరి భాషా,నరసింహులు,పోల్ రెడ్డి,టి శివారెడ్డి,వి హనుమంతు రెడ్డి, శ్రీరాములు నాయుడు,గంగశేఖర్, వేణుగోపాల్ రెడ్డి తదితర నాయకులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాలికల సంరక్షణ మనందరి బాధ్యత

విశాలాంధ్ర-అనంతపురం క్రైం : బాలికల సంరక్షణ తోనే సమాజానికి భవిష్యత్తు ఉంటుందని కలెక్టర్ వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం బుక్కరాయ సముద్రం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మిషన్ శక్తి, కిషోరి వికాసంలో భాగంగా బాలికా సంరక్షణపై ఆయా శాఖల అధికారులు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని ఆయా పాఠశాలల్లో చదువుతున్న 50 వేలమంది విద్యార్థులకు స్వీయ రక్షణకు సంబంధించిన అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. బాలికల స్వీయ రక్షణ పై రూపొందించిన పోస్టరు కలెక్టర్ వినోద్ కుమార్, ఆర్డిటి డైరెక్టర్ విశాల ఫెర్రర్, జిల్లా అధికారులు ఆవిష్కరించారు.

భూ సమస్యలు పరిష్కరించుకోవాలి

విశాలాంధ్ర-ఉరవకొండ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవిన్యూ సదస్సులలో రైతులు సమస్యలను పరిష్కరించుకోవాలని వజ్రకరూరు మండలం చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్ తెలిపారు. శుక్రవారం సర్పంచ్ ఆధ్వర్యంలో రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన రెవెన్యూ అధికారులు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా కార్యాలయాల చుట్టూ తిప్పకుండా సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఆర్డీవో శ్రీనివాసులు మాట్లాడుతూ రైతులకు సంబంధించిన భూ సమస్యలు పరిష్కరించేందుకే ఈ సదస్సులు నిర్వహిస్తున్నా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్, ధర్మపురి గ్రామ సర్పంచ్ బిందెల సోమశేఖర్‌రెడ్డి, తహసిల్దార్ నయాజామాద్, డిప్యూటీ తాసిల్దార్ కేశవరెడ్డి పాల్గొన్నారు.

5న సుబ్రహ్మణ్య షష్టి పూజ, రథోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎస్ఎల్వి మార్కెట్ వద్ద గల సుబ్రహ్మణ్యేశ్వర నాగదేవతల ఆలయములో సుబ్రహ్మణ్య షష్టిపూజ రథోత్సవ వేడుకలు ఈనెల 5వ తేదీన నిర్వహిస్తున్నట్లు అర్చకులు విజయ్ కుమార్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 4వ తేదీన ఉదయం 11 గంటలకు వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరల కళ్యాణ మహోత్సవం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఐదవ తేదీ రెండవ షష్టి రోజు (నాగలమడక తేరు రోజున) విశేష పూజలు ఉదయం ఐదు గంటల నుండి ఏడు గంటల వరకు, పాలాభిషేకము నిర్వహించబడునని తెలిపారు. తదుపరి వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర నాగదేవతల రథోత్సవ వేడుకలు కూడా నిర్వహించబడునని తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9:30 గంటలకే స్వామివారి ప్రతము ఊరేగింపు ఉంటుందని తెలిపారు. కావున ఈ వేడుకలకు అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొని విజయవంతం చేయాలని భక్తాదులు, ఎస్ఎల్వి మార్కెట్ వాసులు తెలిపారు.

హైందవ శంఖారావమును విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: విశ్వహిందూ పరిషత్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో హైందవ శంఖారావం చలో విజయ వాడ జనవరి 5వ తేదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషద్ద విభాగ కార్యదర్శి పులి చర్ల వేణుగోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు వెంగముని, జిల్లా సత్సంగ ప్రముఖ వేద వ్యాసు, ప్రఖండ కార్యదర్శి రామానుజులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో విలేకరులతో వారు మాట్లాడుతూ ఈనెల 5వ తేదీ ఆదివారం లక్షలాది మందితో విజయవాడలో గొప్ప భారీ బహిరంగ సభ జరుగుతున్నదని తెలిపారు. సనాతన ధర్మానికి మూలమైనటువంటి దేవాలయములను రక్షించుకోవడం కోసం, ప్రభుత్వాల చేతిలో ఉన్న దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నడుస్తూ నడుస్తున్నటువంటి ఈ దేవాలయాలకు విముక్తి కలిగించాలని తెలిపారు. దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కలగాలని, హిందూ దేవాలయాలు ను హిందువులే నిర్వహించుకోవాలని, దేవాలయములో వచ్చే ఉండి ఆదాయం హిందువుల కోసమే ఖర్చు పెట్టాలని, దేవాలయ భూములను రక్షించుకోవాలని, దేవాలయముల పైన దాడులను హిందువుల పైన దాడులను నిరసిస్తూ హిందువులందరూ సంగటితంగా ఒక శక్తిని ప్రదర్శించాలని తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లాలోని హిందూ సమాజాన్ని కోరుతూ అందరూ హైదవ శంఖారావమునకు వేలాదిగా తరలిరావాలని తెలిపారు.

వ్యవసాయ సమస్యల పరిష్కారానికే సదస్సులు

విశాలాంధ్ర-రాప్తాడు: వ్యవసాయ, రైతు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకె ళ్తామని తహశీల్దార్ పి.విజయకుమారి తెలిపారు. రాప్తాడు మండల కేంద్రంలో శుక్రవారం సర్పంచ్ సాకే తిరుపాలు, టీడీపీ కన్వీనర్ పంపు కొండప్ప, వీఆర్ఓ చక్రధర్ నాయుడు ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రైతుల వ్యవసాయ భూముల సర్వే, హద్దులు, ఆన్లైన్ నమోదు, రస్తా సమస్యలపై అర్జీలు వచ్చాయి. తరగతిలో ఈ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలక్ష్మి, ఏఓ శేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్ సాకే నారాయణస్వామి, ఉపాధ్యక్షుడు జూటూరు రామకృష్ణ, సర్వేయర్లు రామాంజనేయులు, వీఆర్ఓ గీత, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రీ సర్వేతో భూ సమస్యలకు పరిష్కారం

విశాలాంధ్ర-బొమ్మనహాల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ సర్వేతో గ్రామాలలో ఎన్నో దశాబ్దాల నుంచి ఉన్న భూ సమస్యలు పరిష్కారం అవుతాయని రైతులు దగ్గరుండి తమ భూములను సర్వే చేయించుకోవాలని బొమ్మనహాల్ తహసిల్దార్ మునివేలు తెలిపారు. శుక్రవారం మండలంలోని కురువల్లి గ్రామంలో రీ సర్వే ప్రాజెక్టు పై ర్యాలీ నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెట్టమెదటి సారిగా చేపడుతున్న భూ సర్వేపై రైతులకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో రైతులతో కలిసి తహసిల్దార్ పర్యటించారు. అనంతరం అయన మాట్లాడుతూ కురవల్లి రెవెన్యూలో రైతులకు పలు సమస్యలు అధికంగా ఉన్నాయని వాటి పరిష్కారానికి ఈ భూ సర్వే ఎంతో ఉపయోగపడతుందన్నారు. రైతులందరు సర్వే టీంలు కొలతలు వేసే రోజు పొలాలకు వెళ్లి తమ వద్ద ఉన్న పట్టాదారు పాసు పుస్తకాలు, లింక్ డ్యాక్‌మెంట్లు, రిజిస్ట్రేషన్ స్లాంపులు అధికారులకు చూపించాలన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి భూ సర్వే లేక రైతుల భూములు రికార్డులో నమోదు కాక పోవడంతో రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరిత గతిన సర్వే పూర్తి చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ రవితేజ, విఆర్ఓ రవి, టిడిపి నాయకులు తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం సాధించాలంటే విజయం వెంట పరుగులు తీయాలి

విశాలాంధ్ర-అనంతపురం: నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే విజయం వెంట పరుగులు తీయాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ శుక్రవారం మధ్యాహ్నం రాప్తాడు ఏపీ మోడల్ స్కూల్లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన-2025లో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కృషి,పట్టుదల,దీక్ష,క్రమశిక్షణ, వివిధ అంశాలపై సంపూర్ణ అవగాహన కల్గి ఉండాలన్నారు. జీవితంలో విజయం సాధించాలంటే ఎన్నో అంశాలు ఇమిడి ఉంటాయన్నారు. విజయవెంట విద్యార్థులు పరుగులు తీయాల్సి ఉంటుందని, అయితే అదే సమయంలో అపజయం పాలైతే నిరాశ పడకుండా మరింత ఉత్సాహంతో లోటుపాట్లను గుర్తించి వాటిని సరిచేసుకొని ముందుకెళ్లాలన్నారు. విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలలో పాల్గొనే విద్యార్థులు స్వతంత్రంగా ఆలోచించి ప్రాజెక్టులను రూపకల్పన చేసి తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తారన్నారు. ఇందుకోసం వారు ఎంతో కృషి చేస్తారని, పాఠ్యపుస్తకాలలోనే కాకుండా అంతర్జాలం, ఇతర మార్గాల లోతాము ఎంచుకున్న అంశంపై ప్రాజెక్టులను రూపకల్పన చేయడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. ఇందుకు సంబంధిత ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను ప్రోత్సహించడం ఎంతో ప్రశంసనీయమన్నారు. విద్యార్థులకు టీచర్ల ప్రోత్సాహం ఉంటే వారిలో నూతన ఉత్తేజం కలిగి మరిన్ని విజయాలు సాధించేందుకు సంసిద్ధులుగా ఉంటారన్నారు. ప్రస్తుతం వివిధ ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులన్ని బాగున్నాయన్నారు. ఈ ప్రదర్శనలో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో స్ఫూర్తి రగిలిస్తుందని, అలాగే తోటి విద్యార్థుల మధ్య స్నేహ సంబంధాలు కూడా మెరుగుపడతాయన్నారు. జిల్లా స్థాయిలోనే కాకుండా, రాష్ట్ర స్థాయిలో కూడా జిల్లా విద్యార్థులు బహుమతులు సాధించాలని మంచి అవార్డులు కూడా తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ పరిసరాలు చూస్తుంటే తనకు తన చిన్ననాటి పాఠశాలలో పాల్గొన్న రోజులు గుర్తుకొస్తున్నాయన్నారు. విద్యా వైజ్ఞానిక ప్రదర్శనపై తమ అనుభవాలను వివరిస్తూ జి.గంగోత్రి, పి.వాణి, వేణు భాస్కర్ లు ప్రసంగించిన తీరును జిల్లా కలెక్టర్ వారిని అభినందించారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆదర్శవంతమైన సమాజ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములై పోటీ ప్రపంచంలో భిన్నంగా ఆలోచన చేయడమే కాకుండా, కృషి, పట్టుదలతో చదువుకున్నప్పుడే తాము ఎంచుకున్న రంగంలో ముందుకు వెళ్లగలరన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నారన్నారు. నేటి నుంచి జూనియర్ కళాశాలలో కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత కోరిక మేరకు ఏపీ మోడల్ స్కూల్లో అవసరమైన పనులు చేపట్టేందుకు ఎంపీ నిధుల నుండి రూ.5 లక్షల మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. ఎమ్మెల్సీ మంగమ్మ మాట్లాడుతూ విద్యార్థులు చేసిన ప్రాజెక్టులను చూశానని అవి ఎంతో బాగున్నాయని ఆమె ప్రశంసించారు. మారుమూల పల్లెలో ఉన్నవారు పట్టణాలలో చదివేవారికి ఏ మాత్రం తీసిపోకుండా మంచి ప్రాజెక్టులను రూపొందించడమే విద్యార్థులు అందరూ చక్కగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.వ్యక్తిగత, బృంద, ఉపాధ్యాయుల ప్రదర్శనల విభాగాలలో గెలుపొందిన విజేతలకు ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఈఓ ప్రసాద్ బాబు, రాప్తాడు సర్పంచ్ సాకే తిరుపాల్, ఎంపీడీఓ విజయలక్ష్మి, తహశీల్దార్ విజయకుమారి,ఎంఈఓ మల్లికార్జున, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పద్మజాదేవి, జిల్లా వైజ్ఞానిక అధికారి బాలమురళి,జ్యూరీమెంబర్లు పిఎల్ ఎన్ ప్రసాద్, రఘురాం,డిప్యూటీ డిఈఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భూసమస్యలను పరిష్కరించడమే లక్ష్యం

విశాలాంధ్ర-శింగనమల : మండల పరిధిలోని పెరవలి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భూసమస్యలను పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతోందని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. శుక్రవారం శింగనమల మండలం పెరవలి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతోందన్నారు. 6.12.2024 వ తేదీ నుండి 08.01.2025 వరకు జిల్లాలోని అన్ని గ్రామాలలో భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. గ్రామస్థాయిలో భూ సమస్యలు ఏమున్నాయో చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అవకాశం ఉన్న సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని, సమస్యలు రస్తా, సరిహద్దులు, వంటి వాటిపై రెవెన్యూ సదస్సులలో గ్రీవెన్స్ వస్తున్నాయని, కుటుంబ పరిధిలో భూ సమస్యల పరిష్కారానికి వారు కూడా సహకారం అందించాలన్నారు. ఈ సదస్సులను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. ఈ సదస్సులలో నిబంధనల మేరకు ప్రతి లబ్ధిదారునికి లబ్ధి చేకూర్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్డీఓ కేశవనాయుడు,నియోజకవర్గం ప్రత్యేక అధికారి మల్లికార్జునుడు,ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ జహీర్ అస్లాం,తహసీల్దార్ బ్రహ్మయ్య, ఆయా శాఖలఅధికారులు,రైతులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించనున్న మంత్రి

విశాలాంధ్ర - పెనుకొండ : పెనుకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి మధ్యాహ్న భోజన పథకాన్ని శనివారం పెనుకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ లాంఛనంగా ప్రారంభించనున్నారు, అనంతరం రొద్దం ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు మంత్రి చేతుల మీదుగా మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించనున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ సుదర్శన, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ తెలియజేశారు.

కిశోరి వికాసం బాల్య వివాహ రహిత ఆంధ్రనే లక్ష్యం

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే జూనియర్ కళాశాలలో కిశోరి వికాసం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ కమలమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో గంగాధర్, గుడిబండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ శాంతలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేయాలని ఉజ్వల,ఆరోగ్యకరమైన, సాధికారిత దిశగా కిషోరీ బాలికలు వేసే ప్రతి అడుగులో సమష్టి కృషితో చేయూతనిద్దామని.కిశోరి వికాసం పోస్టర్లను ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేయించారు. కిశోరి వికాసం కార్యక్రమంతో ప్రతి బాలిక భవిష్యత్తును మెరుగుపరచడానికి ఓమంచి అవకాశమని పేర్కొన్నారు. ఈ. కార్యక్రమలో పంచాయతీ కార్యదర్శి ప్రకాష్, మహిళా పోలీస్ కానిస్టేబుల్ దేవిబాయ్, లెక్చరర్ రూప,రక్షిత, సంధ్య, హెల్పర్ అసిస్టెంట్ సుధారాణి, అంగనవాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవం

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని అలుపనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళ ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఎన్.శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడానికి కారణమైన భారతదేశ ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు అయిన సావిత్రిబాయి పూలే 19వ శతాబ్దపు భారత దేశంలో మహిళల హక్కులు మరియు విద్యను మెరుగుపరచడంలో ఆమె పోషించిన కీలక పాత్ర గురించి తెలియజేశారు దేశంలోనే తొలిసారిగా మహిళ ఉపాధ్యాయురాలిగా బాలికలకు అణగారిన వర్గాలకు విద్యా అవకాశాలు కల్పించేందుకు అవిశ్రాంతంగా కృషిచేసిన ఆమె మరియు ఆమె భర్త జ్యోతిరావు పూలేతో కలసి భారత దేశంలో కొత్త శకానికి నాంది పలికిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విధులకు సమయపాలన పాటించని అధికారులు

విశాలాంధ్ర-పెనుకొండ: రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆందోళన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెనుకొండ నగర పంచాయతీ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం ఇవ్వడానికి వస్తే 10 :30 నిమిషాలు అయినా కూడా ఏ ఒక్క అధికారి లేకపోవడంతో కాళీ కుర్చీకి వినిత పత్రం ఇవ్వడం జరిగింది. మంత్రి గారి ఇలా ఖా లోనే ఇలా జరుగుతుంటే మిగతా ప్రభుత్వ కార్యాలయంలో ఏ రకంగా ఉంటుందని అని ప్రజలకు బాధ్యతగా పనిచేయాల్సిన ప్రభుత్వ అధికారులే ఇలా నిర్లక్ష్యం వహిస్తున్నారు. సమయం పాలన పాటించలేదని మున్సిపల్ కార్మికులు డిమాండ్లతో కూడిన వినతి పత్రం మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, పట్టణాన్ని జనాభానుగుణంగా కార్మికల సంఖ్యపెంచాలని, గత 17 రోజులు సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు చిన్న వెంకటేష్, నరసింహులు, ప్రసాద్, భాస్కర్, సూరి, లక్ష్మీదేవి, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై ప్రజలలో అవగాహన కల్పించండి

విశాలాంధ్ర-ఉరవకొండ: సీజనల్ వ్యాధులపై గ్రామ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రజలలో పైన అవగాహన కల్పించాలని ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో సమావేశ భవనంలో కార్యదర్శిలు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాలలో వైద్య ఆరోగ్య సిబ్బందితో మమేకమై ఇంటింటికి ఫీవర్ సర్వే చేయాలని సూచించారు. ఉరవకొండ, వజ్రకరూరు మండలాలకు 14700 దోమతెరలు రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిందని త్వరలోనే ఎంపిక చేసిన గ్రామాల్లో వాటిని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మలేరియా అధికారి కోదండరామిరెడ్డి, ఏపీవో విమల పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతికి నివాళి

విశాలాంధ్ర - పెనుకొండ : సామాజిక సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయా పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి మంత్రి సవిత ఘన నివాళులు మంత్రి మాట్లాడుతూ భర్త జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడిచి తొలి బాలిక పాఠశాలను ప్రారంభించిన మహిళా విద్యావేత్ అట్టడుగు వర్గాలు, మహిళల విద్య కోసం కృషి చేసిన సావిత్రిబాయా పూలే స్త్రీల హక్కుల కోసం పోరాడిన ధీశాలి బాల్య వివాహాలు, సతీ సహగమనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన సావిత్రిబాయి పూలే వితంతు వివాహాలకు బలమైన ఉద్యమాలు నడిపిన సావిత్రిబాయి పూలే చేసిన సేవలను సమాజానికి, మహిళలో కనికి చేసిన సేవలను కొనియాడారు.

ఆడపిల్లలను చదివించే బాధ్యత మనది

విశాలాంధ్ర-శింగనమల: ఆడపిల్లలను రక్షించండి ఆడపిల్లల్ని చదివించే బాధ్యత మనదని ఐసిడిఎస్ టిడిపి ఉమా శంకరమ్మ అన్నారు. శుక్రవారం శింగనమల మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో కిశోర బాలికల వికాసంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ సిడిపిఓ ఉమా శంకరమ్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శింగనమల మండల వ్యాప్తంగా గ్రామాలలో కిశోర బాలికలను చిన్న వయసులోనే బాల్య వివాహాలు చేస్తున్నారన్నారు.బాల్య వివాహాలను నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలుసుకోవాలన్నారు. బాల్యవివాహాలు సాంఘిక దురాచారమన్నారు. బాల్య వివాహాలపై బాలికల విద్య రక్షణ ఆరోగ్యం అభివృద్ధి ఆటంకమే కాకుండా బాలికల కళలను సహకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తున్నారని,బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అనంతరం బాలవివాహాలపై ప్రతిజ్ఞ చేయించారు. పేదరికం నిరక్షరాశ్యత కారణంగా పాఠశాల చదువు కూడా పూర్తికాకుండానే అమ్మాయిలకు వివాహాలు చేస్తున్నారని,ఆమెకు ఇష్టం లేకపోయినా తల్లిదండ్రులు బంధువులు ఒత్తిడి చేసి పెళ్లి పీటల మీద కూర్చో పెట్టి వివాహాలు చేస్తున్నారన్నారు. పెళ్లి సంసారం జీవితమంటే ఏమిటో పూర్తిగా తెలియని వయసులోన బరువు బాధ్యతలుకు బంధీ అవుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి వెంకటలక్ష్మి ఏపిఎం,వీరనారప్ప,అంగన్వాడి సూపర్వైజర్ పి ఉమాదేవి, జ్యోతి,ధనలక్ష్మి, రామాంజనమ్మ, ఉపాధ్యాయులు, ఎంఎస్కేలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

మాకు న్యాయం చేయండి

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని తూట్రాళ్లపల్లి గ్రామంలో రహదారిని ఆక్రమించి ఎద్దుల బండిని ఉంచానంటూ ఇంటి ఎదురుగా నివాసమున్న వెంకట నాగిరెడ్డి మాపై నిందలు వేస్తూ యాడికి ఎంపీడీవో కి పలుమార్లు అర్జీ ఇవ్వడం జరిగిందని, ఇది వాస్తవం కాదని మేము ఇల్లు కట్టేటప్పుడు ఏడున్నర అడుగు ఖాళీ స్థలం వదిలేశామని ఆ స్థలంలోనే మేము ఎద్దుల బండిని పెట్టుకున్నామని అన్నారు. అధికారులు తూట్రాల పల్లి గ్రామం వచ్చి రహదారిని పరిశీలించి తమకు న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు.

నేడు పంచాయతీ నిధులు దుర్వినియోగంపై విచారణ

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల కేంద్రంలోని స్థానిక పంచాయతీ కార్యాలయంలో నిధులు దుర్వినియోగంపై శనివారం డిఎల్‌పిఓ శివనా రాయణ రెడ్డి విచారణ చేపట్టనున్నారు.చిలమత్తూర్ మేజర్ పంచాయతీ అవడంతో నిధులు ఇష్టారాజ్యంగా దుర్వినియోగం చేశారని ఈ మేరకు డిఎల్పిఓ ప్రత్యేకంగా చొరవ తీసుకొని,నిధులు ఏవిధంగా దుర్వినియోగం అయినాయి,ఎందుకు చేశారు,ఎవరు చేశారు. అనే కోణంలో విచారణ చేయనున్నారు.

సంక్రాంతి మెగా క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర-కొత్తచెరువు : కొత్తచెరువు మండల క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సెలవలను పురస్కరించుకొని కొత్తచెరువు లోనే ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సంక్రాంతి మెగా టోర్నమెంట్ 09-01-2025 నుంచి 19-01-2025 వరకు నిర్వహించబడును. రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు చివరి తేదీ 8-01-2025 మధ్యాహ్నం 12 గంటలు.ఈ టోర్నమెంట్లో విజేతగా నిలిచిన జట్టుకి 50వేల రూపాయలు. రన్నర్ గా నిలిచిన జట్టుకి 25వేల రూపాయలు బహుమతి ఇవ్వబడును .టోర్నమెంట్ టెన్నిస్ బాల్ తో నిర్వహించబడును టోర్నమెంట్లో పాల్గొనే జట్లు 1000 ఎంట్రీ ఫీజు చెల్లించ రిజిస్ట్రేషన్ చేసుకున్న జట్లకు మాత్రమే టోర్నీలో ఆడడానికి అనుమతించబడును. ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటలకే మ్యాచులు ప్రారంభమగును .ఒక జట్టులో ఆడిన ప్లేయర్స్ వేరే జట్టులో ఆడటానికి వీలు లేదు గురు హార్డ్ టెన్నిస్ బాల్ టీం సభ్యులే తీసుకొని రావలెను మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ భాస్కర్ బాబు 9908756785, అజాం 9121523294.

కిశోరి వికాసం బాలికలకు బంగారు భవితే లక్ష్యం

విశాలాంధ్ర - చిలమత్తూరు : చిలమత్తూరు మండలంలోని ఆర్.బి.కెలో సిడిపిఓ ఆదేశాల మేరకు కిశోరి వికాసం మండల స్థాయి శిక్షకుల శిక్షణ కార్యక్రమాన్ని సూపర్వైజర్స్ లలిత, రాధ, సునీత బాయి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీడీపీవో శాంతి ,ఎంఈఓ పద్మప్రియ, ఎంపిడిఈఓ రమణ మూర్తి, జిల్లా ప్రొటెక్షన్ ఆఫీసర్ నాగజ్యోతి విచ్చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిశోరి వికాసం కార్యక్రమం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని హిందూపురం సీడీపీఓ శాంతి అన్నారు.గ్రామాలలో జరిగే బాల్య వివాహాలు తగ్గించి వారిని చదువు దిశ గా నడిపించడానికి ప్రతి గ్రామంలో మహిళా పోలీస్ కన్వీనర్ గా కిశోరి బాలికల కమిటీ లను చేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి శిక్షకులు మండలము లోని ప్రతి సచివాలయం నుండి ఎమ్మెస్ కే వెల్ఫేర్ అసిస్టెంట్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

వరి పంట కోతలను పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్‌లో శుక్రవారం రోజున వ్యవసాయ విత్తన

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ప్రభుత్వ వ్యవసాయ విత్తన ఉత్పత్తి క్షేత్రం కు చెందిన వరి పంట కోతల సందర్భంగా వ్యవసాయ శాఖ జిల్లా అధికారులు శ్రీమతి ఉమామహేశ్వరమ్మ మరియు డిడిఏ హెచ్ఎల్సి డిపార్ట్మెంట్ మద్దిలేటి అధికారులు ఇందులో పాల్గొన్నారు.

అనారోగ్యంతో టీడీపీ నాయకుడు మృతి

విశాలాంధ్ర-కొత్తచెరువు : కొత్తచెరువుకు చెందిన చౌకదానపు డీలర్ టిడిపి నాయకుడు గాజుల చంద్రమోహన్ 55 అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. ఈయన మృతదేహానికి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్, ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈయన పార్టీ కోసం అహర్నిశలు పనిచేశారని ఇలా మృతి చెందడం పట్ల పార్టీ మంచి వ్యక్తిని కోల్పోయింది. మృతునికి భార్య ఇద్దరు కూతురు ఉన్నారు.